తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు

మూలపేట సర్పంచ్ గంగ అప్పలనాయుడు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని మూలపేట గ్రామంలో వాటర్ ట్యాంకు మోటారు మరియు పైపులు కూడా పూర్తిగా పాడైపోవడంతో వాటి స్థానంలో కొత్తగా మోటారు మరియు పైపులను ఆర్డబ్ల్యూఎస్ జె ఈ పర్యవేక్షణలో వేయడం జరిగింది.త్రాగినీటితో పాటు పారిశుద్ధ్యం వీధి దీపాలపై ఎప్పటికప్పుడు పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సర్పంచ్ బీశెట్టి గంగ అప్పలనాయుడు తెలిపారు.ఈ కార్యక్రమములో సెక్రటరీ గంగాధర్ తో పాటు వార్డు మెంబర్లు కాండ్రేగుల నాని,యల్లపు హైమావతి నాయుడు,బీశెట్టి నారాయణమూర్తి,బిజెపి మండల అధ్యక్షులు యల్లపు రాజేశ్వరరావు,గ్రామ పెద్దలు శరగడం నాగేశ్వరరావు,కాండ్రేగుల నాగేశ్వరరావు,భీశెట్టి వీరు నాయుడు,భీశెట్టి అప్పారావు,యల్లపు నాగేశ్వరరావు,భీశెట్టి వెంకట అప్పారావు,ఆడారి చిరంజీవి,పీలా శ్రీను,కాండ్రేగుల జగన్నాథరావు,భీశెట్టి త్రినాధ్,కాండ్రేగుల రాము,శరగడం ఋషి పాల్గొన్నారు.

పిఎం సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి

కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: సాంప్రదాయేతర ఇందన వనరుల ప్రోత్సాహంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎం సూర్య ఘర్ సబ్సిడీ వినియోగించుకొని ప్రతి ఇంటికి సోలారు విద్యుత్ యూనిట్ ఏర్పాటుచేసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం (మఫ్ట్ బిజిలీ యోజన) పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సాంప్రదాయేతర ఇందన వనరులు ప్రోత్సాహక బహుమతికి అయిదు గ్రామాలు ఎంపిక అయ్యేలా జిల్లాలో గుర్తించిన గ్రామాలను పూర్తిస్థాయిలో సోలార్ మోడల్ గ్రామాలుగా రూపొందించాలని తెలిపారు. ప్రజలందరూ వినియోగించుకొనేలా ఈ పథకం గూర్చి విద్యుత్ శాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. సోలారు యూనిట్ ఏర్పాటుతో ఉత్పత్తి అయిన విద్యుత్ మనం వాడుకోగా మిగిలిన విద్యుత్ తో ప్రజలకు ఆదాయం వస్తుందనే విషయాన్ని ప్రచారం చేయాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాలకు ఈ పథకాన్ని ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటిపై సోలారు యూనిట్ పెట్టుకొనుటకు అవకాశం గల ఇళ్లను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, ధరఖాస్తు చేయించాలని తెలిపారు. గృహసముదాయాలు, ఆసుపత్రులు, దుకాణ సముదాయాలలో ఏర్పాటుచేసుకొనేలా ఆప్రాంత అసిస్టెంటు ఇంజనీర్లు పనిచేయాలని తెలిపారు. సోలారుయూనిట్లు ఉపకరణాలను సరఫరాచేసే సంస్థలు నాణ్యమైన, వారంటీ గల వాటిని మాత్రమే సరఫరా చేయాలని తెలిపారు. మోడల్ సోలారు గ్రామం ఏర్పాటుకు అవకాశం గల గ్రామాలను గుర్తించాలని అధికారులకు తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్.ఇ. జి. ప్రసాదు పథకం వివరాలను తెలియజేసారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచుటకు, కర్బన ఉద్గారాలను తగ్గించుటకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుతవం ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లాలో ముప్పై వేల సోలారు యూనిట్లు ఏర్పాటుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. వినియోగదారులు 10 కిలోవాట్ల వరకు నేరుగా ధరఖాస్తుచేసుకొనవచ్చునని, 1300 రూపాయలు ఫీజు చెల్లించిన పిదప మాత్రమే ధరఖాస్తు ప్రాసెస్ చేయబడుతుందని తెలిపారు. మూడు కిలోవాట్ల వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, ఒక కిలోవాటుకు 30వేల రూపాయలు, రెండు కిలో వాట్లకు 60వేల రూపాయలు, మూడు కిలోవాట్లకు 78 వేల రూపాయలు సబ్సిడీగా ప్రభుత్వం యూనిట్ స్థాపించిన పిదప 45రోజులలో తిరిగి వినియోగాదారుని బ్యాంకు ఖాతాకు అందిస్తుందని తెలిపారు. యూనిట్ మొత్తానికి బ్యాంకు రుణం పొందే అవకాశం కూడా ఉందని, పెట్టుబడి మొత్తం మూడు లేక నాలుగు సంవత్సరాలలో తిరిగి వచ్చేస్తుందని తెలిపారు. కిలోవాట్ యూనిట్ ఏర్పాటుకు 300 వందలయూనిట్ల వినియోగం గల వినియోగదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1677 మంది ధరఖాస్తుచేసుకోగా వారిలో 288 మంది మాత్రమే 1300 రూపాయలు ఫీజు చెల్లించారని, మిగిలిన వారితో ప్రాసెసింగు ఫీజు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ పి. నారాయణమూర్తి, నెడ్ క్యాప్ దెవలప్మెంటు అధికారి సిహెచ్.పవన్, విద్యుత్ శాఖ ఇఇలు, డిఇలు, ఎఇలు, సోలారు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పై పాలకులకు సవతిప్రేమ

ఏపీ చెరుకు రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసుబాబు

విశాలాంధ్ర-కోటపాడు : ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుపై పాలకులు చిన్నచూపు చూస్తున్నారని, ఈ ప్రాంత ప్రజల జీవనాడి అయిన సుజల స్రవంతిని తక్షణమే పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు డిమాండ్ చేశారు. మంగళవారం కే కోటపాడు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బాబు జగజ్జీవన్‌రామ్ సుజల స్రవంతి ప్రాజెక్టు వల్ల ఉత్తరాంధ్రలో 18 నియోజకవర్గాలు, 408 మండలాలకు చెందిన 1200 కు పైగా గ్రామాల్లో సుమారు 30 లక్షల మందికి తాగునీరు , ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అత్యంత ప్రాధాన్యత కలిగించే ఈ ప్రాజెక్టును పాలకులు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణ గోదావరి డెల్టా ప్రాంతంలో 25 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు అందుతుండగా ఉత్తరాంధ్రలో రెండో పంటకు కేవలం ఏడు శాతం మాత్రమే సాగునీరు అందుతుందన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా అభివృద్ధి చెందిన ప్రాంతాలపై ప్రేమ చూపుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర పై చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులు నిర్మాణానికి రాబోయే బడ్జెట్లో నిధులు విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఇదే అంశాలపై అక్టోబర్ 22వ తేదీన అనకాపల్లి రోటరీ హాల్ లో జరుగు రైతుల ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర అధ్యక్షుడు జి ఈశ్వరయ్య ఇతర రాష్ట్ర నాయకులు , మేధావులు పాల్గొంటారని అన్నారు. ఆనాటి సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు రెడ్డి అప్పలనాయుడు, సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడి బాబు, వర్రీ సన్యాసినాయుడు, సీమునిరి రామునాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-పరవాడ: కుళ్లిపోయిన స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన సంఘటన పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం సముద్రతీరంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాలివి. ఉదయం 6 గంటల సమయంలో సముద్రం ఒడ్డున కుళ్లిన స్థితిలో ఓ మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు పరవాడ పోలీస్‌స్టేషన్ కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీరం పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. 15 రోజుల క్రితమే మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. మృతుని శరీరంపై ఎలాటి దుస్తులు లేవని, చేతులపై మాత్రం కొన్ని పచ్చబొట్టు గుర్తులున్నాయని పోలీస్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. కుడి చేతిపై ఎగిరే గద్ద బొమ్మ, 27 సంఖ్య, ఎస్.డబ్ల్యూఎఫ్ పచ్చ బొట్టు గుర్తులతో పాటు ఎడమ చేతిపై 8 సంఖ్య, చూపుడు వేలుపై వీఆర్ అనే అక్షరాలు తదితర గుర్తులు ఉన్నాయని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. మృతునికి సంబంధించిన వారు కానీ, ఆచూకీ తెలిసినవారు కానీ ఎవరైనా ఫోన్ నెంబర్ 9440796038కు సంప్రదించాలని ఇన్ స్పెక్టర్ కోరారు.

హైస్కూల్ ను సందర్శించిన కార్పొరేటర్

విశాలాంధ్ర-పరవాడ: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రుని పాలెం జడ్పీ హైస్కూల్‌ను ఆ వార్డు కార్పొరేటర్ రౌతుశ్రీనివాస్ మంగళ వారం సందర్శించారు. స్కూల్ పరిసరాలను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం, కూరల రుచిని చూసి ఇంకా నాణ్యత పెంచాలని సిబ్బందికి సూచించారు. కాగా స్కూల్లో లైటింగ్ ఏర్పాటుచేయాలని హెచ్ఎం కార్పొరేటర్ ని కోరారు. దీనికి స్పందించిన రౌతు త్వరలోనే లైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. నాడు నేడులో పూర్తయిన మరుగుదొడ్లను విధిగా ఉపయోగించు కోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

నేటి నుండి పల్లె పండగ

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో ఈనెల 16 నుండి 19 వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ ఈనెల 16 నుండి 19 వరకు మండలంలో పలు గ్రామాల్లో పల్లె పండగ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్ర హెూం మంత్రివర్యులు వంగలపూడి అనిత అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ పాల్గొంటారని అన్నారు. ఈనెల 16న దేవవరం గోడిచర్ల చీడిక ముకుంద రాజుపేట దోసలపాడు రేబాక, 17న సిహెచ్ బి అగ్రహారం న్యాయం పూడి కాగిత చందనాడ డీఎల్ పురం, 18న నక్కపల్లి ఉప్మాక రాజయ్యపేట పెదతీనార్ల జానకయ్యపేట, 19న పెద్దదొడ్డుగల్లు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనవలసిందిగా తెలిపారు.

పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టండి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-యస్.రాయవరం: గ్రామాల్లో పారిశుధ్య పనులపై దృష్టి సాధించాలని ఎంపీడీవో సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశిం చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గల పంచాయతీ కార్యదర్శులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల నూతనంగా బాధ్యత స్వీకరించిన పలువురు పంచాయతీ కార్యదర్శులకు మండలంలో గల పరిస్థితులను వివరించారు. గ్రామంలోని వీధిలైట్లు మంచినీటి కుళాయిల నిర్వహణ, పల్లె పండగ ఏర్పాట్లు పై చర్చించారు. అంతకుముందు నర్సీపట్నం డిఎల్‌డిఓ ఉదయశ్రీ ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రమేష్ బాబు, ప్రసాదు, కర్రి శ్రీను, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి



విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని కొత్తూరు, పెద్దరామ భద్రపురం, ఎస్.నర్సాపురం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో రూ. 5లక్షలతో, పెదరామ భద్రపురం గ్రామంలో రూ. 7 లక్షలతో, ఎస్. నర్సాపురం గ్రామంలో రూ. 13 లక్షలతో రోడ్లు, డ్రైన్లు నిర్మించనున్నారు. ఇందులో 75 శాతం ఉపాధి హామీ పథకం నిధులు, 25 శాతం ఆయా గ్రామ పంచాయతీల నిధులతో అభివృద్ధిపనులు చేస్తారని ఎంపీడీవో జయప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల గోపి, కాండ్రేకుల ధనలక్ష్మి, కలిగట్ల శ్రీను, రమణ, పరాయితీ రాజ్ ఏఈ కచేరి, ఏపీవో హేమలత, పంచాయతీ కార్యదర్శులు వై. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం, ఉపాధి, మానశిక ఉల్లాసం

చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

విశాలాంధ్ర-చోడవరం : యుక్త వయస్సులో క్రీడలు ఆడటం, పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం, ఉపాధి, మానశిక ఉల్లాసం కలిగించే అంశాలు అని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గోవాడ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో 14 నుండి 17 సంవత్సరాలు లోపు వుండే బాల బాలికల ఆటల పోటీలు మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా స్థాయి ఫెన్సింగ్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతో బాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్కూల్ ఆవరణలో గల సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి, పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. కె రాము, మాజీ సర్పంచ్ యేదువాక లక్ష్మణ్ కుమార్, టి.డి.పి. మండల బొడ్డేడ గంగాధర్, గనిశెట్టి శ్రీనివాసరావు, ఎస్.ఎం.ఎస్. ఛైర్మన్ కుప్పిలి గణపతమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు గండి భాస్కర్, గోతిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామ సభలు

విశాలాంధ్ర-పరవాడ : భూముల రీ సర్వేలో జరిగిన అవకతవకలపై వినతులు స్వీకరించి రైతులకు న్యాయం చేసేందుకు గాను మండల వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ మేరకు గ్రామ సభలకు సంబంధించిన షెడ్యూల్ ను మంగళవారం విడుదల చేసారు. 17న తానాంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 19న కలపాకలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 22న పరవాడలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు, 24న కన్నూరులో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 26న పెంటసీమ బోనంగిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, పాయకరావు భోనంగిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 29న భరణికంలో ఉదయం10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, నవంబర్ 1న ఈ.బోనంగిలో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, 2న ఇ. మర్రిపాలెంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 5న పెదముషిడివాడలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా పంచాయతీ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, సామాజిక భవణాల్లో ఈ గ్రామసభలు జరగనున్నట్లు వెల్లడించారు. రీ సర్వేలో నష్టపోయిన రైతులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిస్లెక్సియా అవేర్నెస్ కార్యక్రమం

విశాలాంధ్ర-పాయకరావుపేట : ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 14 నుండి 18వ తేదీ వరకు డిస్లెక్సియా అవేర్నెస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా డిస్లెక్సియా అవేర్నెస్ కార్యక్రమం పై స్థానిక పీహెచ్ వాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు డిస్లెక్సియా గురించి వివరించడంతో పాటు, అభ్యసన వైకల్యం ఉన్న పిల్లల యొక్క తల్లిదండ్రులకు పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, అప్పలనాయుడు, విజయ్ కుమార్, క్రాంతి కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

ఓ... కలాం నీకు మా... సలాం

శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చోడవరం: శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యం లో నడుపబడుతున్న విద్యార్థి డిగ్రీ కళాశాలలో మంగళవారం డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు నిర్వహించారు. భారతదేశ ముద్దుబిడ్డ, పద్మ విభూషణ్, భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విద్యార్థులందరికీ ఆదర్శప్రాయులు అందుకే ఆయన జన్మదినాన్ని ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలాంని ఆదర్శంగా తీసుకుంటున్నామని చిరు కవితల ద్వారా తెలియజేశారు. ఓ కలాం.... నేటి విద్యార్థులం, భావి భారత పౌరులం, మీ పుస్తక పాఠకులం, కలలను సాధించే శోధకులం, మీ బాటలో నడిచే ప్రయాణికులం, కర్తవ్యాలను నెరవేర్చే కార్యశూరులం, మీ ప్రయోగాలను వీక్షించే వీక్షకులం, అంటూ విద్యార్థులు తమ విజ్ఞతను చాటుకున్నారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూసర్ల సంతోష్ కుమార్ గారు, వేచల్లపు అర్జున రావు గారు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అదత్రావు రామారావు, మేడిశెట్టి శంకర్, చీపురుపల్లి దేముడు నాయుడు, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

నకిలీ విలేఖరులు వార్త పై ఖండన

విశాలాంధ్ర - చోడవరం : నకిలీ విలేఖరులు అని విశాలాంధ్ర పత్రికలో మంగళవారం వచ్చిన వార్తకు ఖండేపల్లి ప్రసాద్, కుటుంబ సభ్యులు ఖండిస్తూ మంగళ వారం ఓ ప్రకటన విడుదల చేశారు. తమ కుటుంబ సభ్యుడు ప్రసాద్ పై వచ్చిన ఆరోపణలు అసత్యమైనవని, ఎదుగుదలను ఓర్వలేక కొందరు చేసిన అసత్య ఆరోపణలు అవాస్తవమని తెలియజేసారు.

ప్రపంచ అంధుల ఆసరా దినోత్సవ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-యస్.రాయ వరం : సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ అంధుల ఆసరా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఎం.ఎస్.వి. కె.బాలాజీ ఆదేశాలు మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ వి శక్తి ప్రియ, నేత్ర తనిఖీ నిపుణులు బి.వెంకటరావు ఆధ్వర్యంలో నేత్రదానం చేయండి... ఇంకో ఇద్దరికీ చూపునివ్వండి, నేత్రదానం..మహా దానం అనే నినాదాలు తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.డి.పి.క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎస్.వి.ఎస్.ప్రసాద్ ,స్టాఫ్ నర్సు వెంకట్ , ఫార్మసిస్ట్ రీటా రత్నం, ల్యాబ్ టెక్నీషియన్ ఇందల హరి నాథ్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై. అనుషా,హెల్త్ సెక్రటరీ ఎం.రాజేశ్వరి , ఆఫీసు అసిస్టెంట్ ఎస్.డి. భాషా, ఇతర ఆసుపత్రి సిబ్బంది, కంటి ఆపరేషన్ లు చేసుకున్న పేషెంట్లు పాల్గొన్నారు.అలాగే ఇంతకు ముందు తనిఖీ చేయించుకున్న కొందరు పేషంట్స్ కు కళ్లద్దాలు పంపిణీ చేశారు.

అధికారులను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పరవాడ: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పరవాడ తహశీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్యామ్ సుందర్ ను మండల టీడీపీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా కార్యాలయాల్లోని ఇద్దరి అధికారులకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు వియ్యపు చిన్న, పైల వరలక్ష్మి, బొండా తాతారావు, బొండా సన్నిదేముడు, పైల రధాల సన్యాసిరావు, కె ఆర్ కె రాజు, ఇందల కొండలరావు, రౌతు మూర్తి పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన భీమరశెట్టి

విశాలాంధ్ర-మునగపాక: అనకాపల్లి జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియామకం అయిన ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్,మైనింగ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రను తెదేపా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనువాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఇన్చార్జి మంత్రిగా నియామకం అయిన సందర్భంగా సాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము కూడా ఉన్నారు.

పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం

- కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి
- పలు గ్రామాల్లో సిసి రోడ్లకు ఎమ్మెల్యే సుందరపు శంకుస్థాపన

విశాలాంధ్ర-మునగపాక: గాంధీజీ కలలుగన్నా గ్రామ స్వరాజ్యం సాధించడం కోసం పల్లె పండుగ నిర్వహించడం జరుగుతుందని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు.మండలంలో మెల్లిపాక,చూచుకొండ,గణపర్తి ,తిమ్మరాజుపేట,వాడ్రాపల్లి, నాగులాపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ పురస్కరించుకొని గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా మంగళవారం డ్రెనేజీలు,సిసి రోడ్లు నిర్మాణా ప్రారంభోత్సవానికి సుందరపు విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ చేతుల మీదగా శిలాఫలకాలు ప్రారంభించి,కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విజన్ లో భాగంగా పంచాయతీ వారోత్సవాలు పల్లె పల్లెనా ఒక పండగ వాతావరణంలో వారం రోజులు నిర్వహించటం దానిలో భాగంగా పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషమని అన్నారు.అలాగే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి యలమంచిలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో పని చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు,జనసేన మండల అధ్యక్షుడు టెక్కలి పరశురామ్,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,మాజీ ఎంపీపీ ఆడారి మంజు,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు,దాడి ముసలి నాయుడు,అనకాపల్లి పార్లమెంటరీ రైతు ఉపాధ్యక్షుడు మళ్ల వరాహ నర్సింగరావు,కొర్రపాటి వీర రాజశేఖర్,ఏ.వి సత్యనారాయణ,కాళ్ళ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం, ఉపాధి, మానశిక ఉల్లాసం

చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

విశాలాంధ్ర-చోడవరం: యుక్త వయస్సులో క్రీడలు ఆడటం, పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం, ఉపాధి, మానశిక ఉల్లాసం కలిగించే అంశాలు అని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గోవాడ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో 14 నుండి 17 సంవత్సరాలు లోపు వుండే బాల బాలికల ఆటల పోటీలు మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా స్థాయి ఫెన్సింగ్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతో బాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్కూల్ ఆవరణలో గల సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి, పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. కె రాము, మాజీ సర్పంచ్ యేదువాక లక్ష్మణ్ కుమార్, టి.డి.పి. మండల బొడ్డేడ గంగాధర్, గనిశెట్టి శ్రీనివాసరావు, ఎస్.ఎం.ఎస్. ఛైర్మన్ కుప్పిలి గణపతమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు గండి భాస్కర్, గోతిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ లో ఏరులై పారుతున్న మద్యం

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం లో అధిక ధరలకు మద్యం ఏరులై పారుతోంది. ఒక్కో సీసా పై రూ.100 నుండి 200 లు పైగా వేసి బ్లాక్ లో అమ్ముతున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు. రోజంతా కష్టించి పనిచేసే కార్మికులకు, అలవాటుగా మారిన మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ప్రైవేటు దుకాణాలకు వేలం పాటలు జరిపిన ప్రభుత్వం, ఎప్పటి నుండి ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తారు అనే విషయాన్ని స్పష్టత ఇవ్వక పోవడంతో దళారీలు అధిక ధరలు దండుకుంటున్నారు.

పంచాయతీ పాలన పై పాలకులకు శిక్షణ

విశాలాంధ్ర-చోడవరం: పంచాయతీ పాలన, అభివృద్ధి, నిర్వహణ తదితర అంశాలపై వైస్ సర్పంచ్, వార్డు మెంబర్ల కు స్థానిక ఎంపిడిఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో తొలివిడత శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.పి.పి. గాడి కాసమ్మ హాజరయ్యారు. పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీలు ఏర్పాటు, రికార్డులు నిర్వహణ, అభివృద్ధి, ప్రజా సంక్షేమం వంటి అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్డి. ఓ.మహేష్, పలు గ్రామాల వైస్ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్ టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మండల ప్రజా పరిషత్ పాఠశాలలను పిఆర్టియు నాయకులు సందర్శించి పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించారు. మరిముఖ్యంగా జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ఉపాధ్యాయులు అందరూ కోరడం జరిగింది. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి , వాటిని పరిష్కరించడానికి పి ఆర్ టి యు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్ రాయవరం మండల పి ఆర్ టి యు అధ్యక్షులు భద్ర రావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలను అన్ని పాఠశాలకు పిఆర్ టియు బృందం వారు అందించి జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాదె శ్రీనివాసులు నాయుడుని గెలిపించాలని పిఆర్టియు బృందం వారు ఉపాధ్యాయులును కోరారు. పిఆర్‌టియు సభ్యత్వానికి అనూహ్య స్పందన రావడం ఎంతో శుభపరిణామం ఆనందదాయకమని స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రామారావు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చక్రవర్తి, ప్రసాద్, సమన్వయకర్త సత్యనారాయణ, కోశాధికారి జాన్ సామ్యూల్ రాజ్, జిల్లా కౌన్సిలర్ రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.